

ఎస్పీ గౌస్‌ఆలంకు జ్ఞాపికను అందజేస్తున్న సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు



● వ్యవసాయ బావుల నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్న బజార్‌హత్నూర్ మండలం చింతకర్ర గ్రామస్థులు



● బోథ్‌లో మంచినీటి కోసం క్యూలైన్‌లో బకెట్‌లను పెట్టారిలా..

● సోనాలలో బోరుబావు నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్థులు

ముంచుకొస్తున్న.. జలగండం

- జిల్లాలో ఆందోళనకరంగా భూగర్భ జలాలు
- 7 మండలాల్లోని మొత్తం 80 గ్రామాల్లో తీవ్రమైన నీటిఎద్దడి
- ఇచ్చోడ మండలంలో గరిష్టంగా 28.85 మీటర్ల లోతులోకి..
- ప్రారంభమైన వేసవి.. అప్రమత్తంగా లేకుంటే ఆపదే
- జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం 37 నుంచి 38 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదు

ఆదిలాబాద్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): వేసవి కాలం ప్రారంభంలోనే వేగంగా నీటిమట్టం పడిపోవడం గుబులు రేపుతోంది. ప్రతియేటా జిల్లాలో తాగునీటి ఎద్దడి తీవ్రంగానే ఉంటుంది. అయితే, గిరిజన మారుమూల గ్రామాల్లోనైతే మరి దారుణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. కిలోమీటర్ల మేర వెళ్లి తాగునీటిని తీసుకొచ్చుకునే పరిస్థితులు నెలకొంటాయి. జిల్లా సాధారణ వర్షాపాతం 1193 మిల్లీమీటర్లు కాగా, ఈసారి అధికంగానే వర్షాపాతం నమోదైంది. కానీ, ఫిబ్రవరి ముగిసే సరికి జిల్లా సగటు భూగర్భ జలమట్టం 8.54 మీటర్ల లోతులోకి పడిపోయింది. గతేడు ఫిబ్రవరితో పోల్చుకుంటే ఈ యేడు 1.14 మీటర్ల లోతులోకి నీటిమట్టం పడిపోయినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. వేసవి ప్రారంభంలోనే పరిస్థితులు ఇలా ఉంటే.. ఏప్రిల్, మేలలో పరిస్థితి ఎలా ఉంటుందో? నని జనం ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే బజార్‌హత్నూర్, బోథ్, బేల, ఉట్నూర్, తలమడుగు, ఇంద్రవెల్లి, నేరడిగొండ మండలాల్లోని పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రమైంది. అలాగే వ్యవసాయ బోరుబావులు కూడా ఎండి పోవడంతో రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుంటూ పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 37 నుంచి 38 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మండిపోతున్న ఎండలతో భూగర్భ జలాలు వేగంగా పడిపోవడం సర్వత్రా ఆందోళనను రేపుతోంది.

రూ.307.45 కోట్లతో ప్రతిపాదనలు

వేసవి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైనట్లు తెలుస్తుంది. ఇప్పటికే జిల్లాలో 7 మండలాల పరిధిలో సుమారుగా 80 గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.307.45 కోట్ల నిధులతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అవసరమైన చోట తాగునీటిని సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ రూరల్, బజార్‌హత్నూర్, గాదిగూడ, ఇంద్రవెల్లి, నార్నూర్, ఉట్నూర్, సిరికొండ మండలాలను సమస్యాత్మక మండలాలుగా గుర్తించారు. అంతేకాకండుడా ఈ మండలాలపై అధికారులు ప్రత్యేకదృష్టిని సారిస్తున్నారు. ఇప్పటికే చెరువులు, కుంటలు, బావులు ఎండిపోవడంతో తాగునీటితో పాటు సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జిల్లాలో మూడు కాలాలు అతిగానే ప్రభావం చూపడంతో ప్రతియేడు ఇవే పరిస్థితులు నెలకొంటున్నాయి.

ప్రమాదకర పరిస్థితిలో ఇచ్చోడ

ఎండల తీవ్రతకు భూగర్భ జలాలు వేగంగా అడుగంటుకపోతున్నాయి. ముఖ్యంగా ఇచ్చోడ మండలంలో గరిష్ఠంగా 28.85 మీటర్ల లోతులోకి భూగర్భజలం పడిపోవడం ఆందోళన రేపుతోంది. అలాగే గాదిగూడలో 18.60 మీటర్లు, బోరజ్‌లో 13.25 మీటర్లు, గుడిహత్నూర్‌లో 12.50 మీటర్ల లోతులోకి భూగర్భ జలమట్టం పడిపోయింది. దీంతో పలు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో అయితే స్థానికంగా అందుబాటులో ఉన్న వ్యవసాయ బోరుబావుల నుంచి ప్రజలు తాగునీటిని తీసుకొచ్చుకునే

(తరువాయి 6వ పేజీలో...)

బదిలీపై వెళ్తున్న ఎస్పీ గౌస్‌ఆలంకు సన్మానం

ఆదిలాబాద్ రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ గౌస్ ఆలంను సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సభ్యులు శనివారం సన్మానించారు. ఆదిలాబాద్ డీపీవో కార్యాలయంలో ఈ సందర్భంగా ఎస్పీకి జ్ఞాపికను అందజేశారు. ఎస్పీగా జిల్లాలో ఆయన అందించిన సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడారు. కాగా, గౌస్ ఆలం కరీంనగర్ సీపీగా బదిలీపై వెళ్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, కోశాధికారి సూర్యకాంత్, కందుల రవీందర్, ఉరడే సుభాష్, నర్సింలు, తదితరులున్నారు.

ఎల్ఆర్ఎస్ సందేహాల నివృత్తికి హెల్ప్ డెస్క్

ఆదిలాబాద్ రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేని లేఅవుట్ క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు హెల్ప్ డెస్క్‌ను కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా సందేహాలు ఉన్నవారు సెల్ నెం. 8309959444 ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ఈనెల మార్చి 31లోగా క్రమబద్ధీకరణ రుసుం చెల్లించే వారికి 25 శాతం రిబేట్ వర్తిస్తుందని పేర్కొన్నారు.

16న ఏకలవ్య పాఠశాలలో ప్రవేశ పరీక్ష

ఉట్నూర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో 6వ తరగతి ప్రవేశ పరీక్షను ఈ నెల 16న నిర్వహించనున్నట్లు గిరిజన గురుకులాల రీజినల్ కో ఆర్డినేటర్ అగస్టిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను విద్యార్థులు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఈఎంఆర్ఎస్ ఉట్నూర్, సిర్పూర్ కాగజ్‌నగర్‌లలో పరీక్ష కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ● జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



సీతాగొందిలో డెస్క్ టేబుళ్లను పరిశీలిస్తున్న డీఈవో



నార్నూర్‌లో మాట్లాడుతున్న ఐటీడీఏ డీడీ వసంత రావు



జైనథ్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో రవీంద్రనాథ్



పోచంపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

ఉట్నూర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న మహిళ సంక్షేమ కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని లక్కారంలోని రాంజీగోండు భవనంలో వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. ఆ తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల మహిళలకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే ఆ కుటుంబాలు అభివృద్ధి చెందినట్లు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అన్ని రకాల కృషి చేస్తుందని మహిళలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఉమాదేవి, ఏపీఓ బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ మేస్రం మనోహర్, డాక్టర్ కోవ అనురాధా, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తం, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంతరావు, ఆర్టీఐ జిల్లా సభ్యుడు దూట రాజేశ్వర్, మహిళలు మేస్రం భాగ్య, సరస్వతి, రాజమణి, అన్నపూర్ణ, నీలాబాయి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండలంలోని సీతాగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు డీఈవో ప్రణీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐడీబీఐ బ్యాంక్ ఆదిలాబాద్ శాఖ రూ.లక్ష యాభై వేల విలువ గల డెస్క్ టేబుళ్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. ఇందేలో ఎంఈవో రాథోడ్ ఉదయ్ రావ్, ఎస్‌వో నారాయణ, ఆదిలాబాద్, ఉట్నూర్ బ్యాంక్ మేనేజర్లు ప్రవీణ, మహేందర్, అసిస్టెంట్ మేనేజర్ సాయికుమార్, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ గిరిజబాయి, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రం బాలికల విద్యార్థులు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ వసంత్ రావ్ హాజరయ్యారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ఉత్తమ మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఇందులో ఏటీడబ్ల్యూ క్రాంతి, ప్రధాన ఉపాధ్యాయుడు జాదవ్ విఠల్, పీడీ విశ్వనాథ్ ఆడె, నీలయ్య, రాజేశ్వర్ రాథోడ్, వసంత రావు, సూరత్ సింగ్, శంకర్ రాథోడ్, ప్రకాష్, రాజశేఖర్, పండిత్ సింగ్, గంగా, రాజ్యలక్ష్మి, విజయ, వనిత, తదితరులు పాల్గొన్నారు.

● మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

జైనథ్: సమాజంలోని మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ అన్నారు. ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా శనివారం జైనథ్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా వివిధ రంగాలను తీసుకొని ఆర్థిక స్వయం సంవృద్ధి సాధించే విధంగా మహిళలు ముందుండాలని అన్నారు. ఇందులో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అడ్డి రూకేష్‌రెడ్డి, ట్రైనీ ఎస్సై మధుకృష్ణ, ఎంపీడీవో లంకా నర్సింగ్ రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శృతి, తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

సిరికొండ రూరల్: మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం సిరికొండ మండలంలోని పోచంపల్లి గ్రామ పరిధిలో మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వంద రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న మహిళలతో కలిసి ఫీల్డ్ అసిస్టెంట్ జాదవ్ ఆనంద్‌రావు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం మహిళలను ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించి ఒకరికొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, మహిళ కూలీలు పాల్గొన్నారు.

మావల: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండల కేంద్రంలో ఎంఈవో సరోజను కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు, గ్రామస్థులు సన్మానించారు. అదేవిధంగా మావల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ సిబ్బందిని ఎస్సై వంగ విష్ణు వర్ధన్ శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

తలమడుగు: మండలం సుంకిడి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆరు నుంచి పదవ తరగతి బాలికలకు చిత్రలేఖనం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక, అంగన్‌వాడీ ఉన్నత పాఠశాలల ముందు పండ్లు అమ్ముకునే 75 ఏళ్ల వయసు గల తుమ్మ గంగమ్మను ఘనంగా సన్మానించారు. గంగమ్మను చూసి కష్టపడే మనస్తత్వం, సంస్కారం నేర్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి అన్నారు. అంతకు ముందు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ యొక్క గొప్పతనాన్ని గురించి తెలిపారు. స్త్రీ ఒక అమ్మగా, భార్యగా సోదరిగా, మిత్రురాలిగా ఎల్లవేళలా పురుషుడితో సమానంగా.. అన్నింట్లో చేదోడు వాదోడుగా ఉంటుందని, స్త్రీలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.గజానన్ వై.రామ్‌రెడ్డి సుకుమార్ పెట్కులే, సి.శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, పీడీ నాందేవ్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



మావలలో ఎంఈవో సరోజను సన్మానిస్తున్న నాయకులు



సుంకిడిలో వృద్ధురాలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

రంజాన్ వేళలు

ఆదివారం	సోమవారం
ఇఫ్తార్ సా.6.30	సహర్ ఉ.5.06



నీ ప్రభువు పవిత్రతను కాపాడుతూ.. కొనియాడుతూ.. స్తుతిస్తూ ఉండు. సాష్టాంగ పడేవారిలో చేరిపో. నిశ్చయమైనది (మరణం) వచ్చే వరకు నీ ప్రభువును ఆరాధిస్తూ ఉండు.

గోవుల అక్రమ తరలింపును ఆపండి

బోథ్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): గోవధ శాలకు గోవులు తరలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సోనాల, బోథ్ మండలాల హిందూ వాహిని భజరంగ్‌దల్ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ ఈ విషయమై వినతిపత్రం అందించారు. రానున్న రంజాన్ పండుగకు పెద్దఎత్తున గోవులు తరలించే ఆస్కారం ఉందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.



బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న సభ్యులు

'లక్క సేకరణతో ఆర్థికంగా ఎదగాలి'

భీంపూర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): ఆదివాసీలు అటవీ ప్రాంతాల్లో దొరికే లక్క సేకరించి ఆర్థికంగా ఎదగాలని ఆదిలాబాద్ ఫారెస్టు రేంజ్ అధికారి గులాబ్‌సింగ్ అన్నారు. ఆయన అధికారులతో కలిసి శనివారం మండలంలోని ఇందుర్‌పల్లి, శాంతినగర్ గ్రామస్థులతో అర్లి(టి) రైతువేదికలో లక్క సేకరణపై శిక్షణ సదస్సును నిర్వహించారు. ఆయనతో ఫారెస్టు సెక్షన్ అధికారి మోహపత్‌రావు, ఫారెస్టు బీట్ అధికారులు రామేశ్వర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఆధార్ కార్డుల మార్పిడి బోథ్‌లోనే?

బోథ్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఓ ఆధార్ సెంటర్‌లో ఆధార్ కార్డుల మార్పిడి జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సదరు ఆధార్ కార్డు సెంటర్ యజమాని డబ్బులు దండుకొని పుట్టిన తేదీలను మార్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఓ వర్గానికి చెందిన వ్యక్తి ఆధార్ కార్డులో జన్మించిన తేదీ సంవత్సరాన్ని మార్చినట్లు పలువురు పేర్కొంటున్నారు. దీంతో పోలీసు అధికారులు విచారణ ప్రారంభించారు. కాగా ఈ విషయమై స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్‌ను వివరణ కోరగా.. తమ విచారణ కొనసాగుతుందని ఆధార్ కార్డులో జన్మ తేదీలను మార్చిన సెంటర్ యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.


మృతి చెందిన శ్రీవిద్య


తల్లిని కోల్పోయిన పసికందు

రక్తహీనతతో కోలాం బాలింత మృతి

● మహిళా దినోత్సవం రోజున విషాదం

ఉట్నూర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): ప్రపంచ మహిళా దినోత్సవం రోజున మండలంలోని లక్కారం గ్రామంలో విషాదం నెలకొంది. నెల రోజుల బాలింత అయిన కోలాం ఆదివాసీ గిరిజన యువతి శ్రీవిద్య(23) రక్తహీనతతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. ఉట్నూర్ మండలంలోని రాముగూడకు చెందిన భగవంత్‌రావు, శ్రీవిద్య దంపతులు. వీరిద్దరూ గత కొంత కాలంగా లక్కారం గ్రామంలో నివాసం ఉంటూ.. కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే శ్రీవిద్య 15 రోజులుగా రక్తహీనతతో బాధపడుతూ.. శనివారం మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. తల్లి మరణంతో నెల రోజుల పసిపాప ఆలనాపాలన చూసేవారు ప్రస్తుతం కరువయ్యారు.

కాగా, శ్రీవిద్య రక్తలేమితో బాధపడుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సామాజికవేత్త మర్సుకోల తిరుపతి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో సైతం ఆమెకు రక్తం ఎక్కించలేకపోయారని విమర్శించారు. అంతేకాకుండా మృతదేహాన్ని గిరిజనుల స్వగ్రామానికి తరలించడానికి సైతం ఐటీడీఏ అధికారులు వాహనం కేటాయించ లేకపోయారని విమర్శించారు. గిరిజన జాతికి చెందిన అధికారులు ఉన్నా.. ప్రయోజనం లేకుండా పోతోందని ఆయన వాపోయారు. ఏజెన్సీలోని గర్భవతులు, బాలింతలు ఆరోగ్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్న అధికారులు.. సకాలంలో స్పందించకపోవడం వల్లనే ఇలాంటి రక్తలేమి మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గిరిజనులు రక్తహీనతకు గురికాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. మృతి చెందిన శ్రీవిద్య పసిపాపకు కావాల్సిన వైద్య సౌకర్యాలు అందించాలని గిరిజనులు కోరుతున్నారు.

● వెడ్మ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

లక్కారంలో మృతి చెందిన బాలింత శ్రీవిద్య అంత్యక్రియల కోసం వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అనుచరులు వారి ఇంటికి వెళ్లి మృతురాలి తల్లి టేకం లక్ష్మికి అంత్యక్రియల కోసం రూ.5వేలు అందించి మానవత్వం చాటుకున్నారు.

ఆంబోతు దాడిలో వృద్ధుడి మృతి

ఉట్నూర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్యాంపూర్‌లో రోడ్డుపై వెళ్తున్న వృద్ధుడిపై ఆంబోతు దాడి చేయడంతో వృద్ధుడు దుర్మరణం చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. శ్యాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బుదందేవ్‌నగర్‌కు చెందిన మక్కల సాయిలు(65) అనే వృద్ధుడు రోడ్డు పక్కన నడుస్తూ వెళ్తుండగా ఊరుమీది ఆంబోతు(ఎద్దు) దాడి చేసింది. దీంతో మృతుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తరలించగా.. అప్పటికే ఆయన మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. దీంతో భార్య, పిల్లలు మృతదేహాన్ని ఇంటికి తీసుకు వెళ్లారు.

ఘనంగా నూతన విగ్రహాల ఊరేగింపు

తలమడుగు, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా శనివారం సారలమ్మ, పోచమ్మ విగ్రహాలతో స్థానిక వేంకటేశ్వర ఆలయం నుంచి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం వేద పండితులతో యజ్ఞ కార్యక్రమాలతో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంటి, నల్ల పద్మాకర్ రెడ్డి, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు తెలపాలి

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే సతీమణి ఉమాశంకర్

జైనథ్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఉన్న నేటి స్త్రీలు దేశ సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు తెలపాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ సతీమణి ఉమాశంకర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఉమ్మడి జైనథ్ మండలంలోని ఆడ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి బాలికలే రేపటి భారత మహిళామణులని, వారు మంచి క్రమశిక్షణ, దేశభక్తి, సంస్కారం, ఉన్నత విద్యను అభ్యసించి దేశ అభ్యున్నతికి పాటు పడాలని ఆకాంక్షించారు. ఇందులో ఆడ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బుర్రి అనిత, పీఎస్ హెచ్ఎం భైరాం, హెచ్ఎం గుణవంతురావ్, మహిళ ఉపాధ్యాయులు లావణ్య, వినత్, శంకర్‌రెడ్డిలతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులు ఆడ గ్రామ పజలు మహిళలు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, గ్రామాభివృద్ధి కమిటీ కార్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో డబ్ల్యూపీసీలకు సీఐ భీమేష్, ఎస్సై తిరుపతిలు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా కానిస్టేబుళ్లకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ భీమేష్, ఎస్సై తిరుపతి మాట్లాడుతూ.. స్త్రీ సృష్టికి మూలమని, స్త్రీ లేకపోతే జననం లేదని, అసలు సృష్టి లేదన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. ముక్రా(కె) గ్రామంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ కలిసి మొక్కలు నాటి సంబురాలు జరుపుకున్నారు. బస్టాండు సమీపంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహిస్తున్న నిర్వాహకురాలిని మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక కార్యకర్త నిమ్మల సంతోష్ రెడ్డి శాలువాతో సన్మానించారు.

● మహిళా పోలీసుల పనితీరు ఆదర్శం

బోథ్: మహిళా పోలీసులు సమాజ సేవలో తమ సేవలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని, వారి సేవలు ఆదర్శమని ఎస్సై ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మహిళా పోలీసులు ఎంతో ఓర్పు నేర్పుగా వ్యవహరిస్తున్నారు. ఇందులో ట్రైనీ ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, ఏఎస్ఐ ధారాసింగ్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

అలాగే, మహిళలు పురుషులతో పోటీపడి అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని, దేశాభివృద్ధిలో వారి పాత్ర ఎంతగానో ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.గంగారెడ్డి, మాజీ చైర్మన్ రాజు యాదవులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో మహిళా సంఘాల వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు కేక్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే, ధనుర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు


ఆడలో ఎమ్మెల్యే సతీమణికి స్వీట్లు తినిపిస్తున్న టీచర్లు

రావుల శంకర్ మహిళా ఉపాధ్యాయులను విద్యార్థినులను ఘనంగా సన్మానించి సమాజంలో మహిళల పాత్ర గురించి వివరించారు. రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగేపు బొర్రన్న గ్రామానికి చెందిన మహిళలను సన్మానించి వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని వేదం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంతోష్, పాఠశాల మహిళా ఉపాధ్యాయులను స్థానిక పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ ఘనంగా సన్మానించారు. అలాగే, నాగభూషణం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

● మున్సిపల్ కార్మికులకు సన్మానం

ఆదిలాబాద్ రూరల్: మున్సిపల్ కార్మికుల సేవలు గొప్పవని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఆడె నూర్ సింగ్, నర్ర నవీన్ యాదవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పీఆర్‌టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఐఎఫ్‌డబ్ల్యూ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదిలాబాద్ లోని మేస్త్రి భవనంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అలాగే శనివారం డాక్టర్ రవి కిరణ్ యాదవ్ సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్మించారు.

ఆదిలాబాద్ రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల విద్యార్థుల పాఠశాలను కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ సందర్శించారు. విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బాలికలకు పెన్నులు, పెన్సిళ్లు అందించారు.

'చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం'

ఇచ్చోడ, మార్చి 8(ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చడం మంచి విషయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీడీసీ కమిటీ సభ్యులు చేసే సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రయాణికులు ప్రశంసించారు. ఇందులో వీడీసీ గౌరవ అధ్యక్షుడు అన్నెల లక్ష్మణ్, అధ్యక్షుడు పెరుమాండ్ల నారాయణ, పలువురు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వీడీసీ ఎన్నికల కోసం సన్నాహాలు

బోథ్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): బోథ్ గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నికల కోసం పట్టణవాసులు సన్నాహాలు ప్రారంభించారు. ఈనెల పదవ తేదీన షాదీఖానాలో ఎన్నికలను నిర్వహించినట్లు అడ్‌హక్ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నామినేషన్ స్వీకరిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. 11 నుంచి 12 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, అనంతరం మధ్యాహ్నం 1.30 నిమిషాల నుంచి మూడు గంటల వరకు ఎన్నికలను నిర్వహించనున్నారు.

'ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం'

నేరడిగొండ, మార్చి 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం లభిస్తుందని హెచ్ఈవో పవార్ రవీందర్ అన్నారు. శనివారం స్థానిక పీహెచ్‌సీలో 50 మంది రోగులకు కఫ పరీక్ష నమూనా సేకరించారు. టీబీ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీలో అవగాహన కల్పించారు. టీబీ అంటే భయపడవద్దని, టీబీ ఇప్పుడు వంద శాతం నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంతోష్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డులకు విద్యార్థుల ఎంపిక

జైనథ్, మారి 8(ఆంధ్రజ్యోతి): సమాజంలో వినూత్న ఆలోచనలకు గాను ప్రభుత్వం నిర్వహించే ఇన్‌స్పైర్ అవార్డులకు గాను జైనథ్ ప్రభుత్వ మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎల్.రాము తెలపారు. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన బోడేవార్‌నందిని, బతారు యువన్‌తేజ్, షెండేఅతశ్రీలు ఉన్నారు. వీరు భవిష్యత్ ప్రయోగాలకు రూ.10వేలు అందుకోనున్నారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.

ముంచుకొస్తున్న.. జలగండం

(5వ పేజీ తరువాయి...)

పరిస్థితి ఏర్పడుతోంది. కొన్నిచోట్ల అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా.. ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. అధికారులు అప్రమత్తంగా లేకుంటే ఏప్రిల్, మేల నెలల్లో తీవ్రమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది.

ధరిచేరని 'భగీరథ'!!

జిల్లాలో ఇప్పటి వరకు చాలా గ్రామాలు మిషన్ భగీరథ నీటికి నోచుకోవడం లేదు. పైపులైన్ వేసి తాగునీటి ట్యాంకులను నిర్మించినా.. వృధాగానే దర్శనమిస్తున్నాయి. వందకు పైగా గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడం లేదని తెలుస్తుంది. మరమ్మతుల పేరిట అధికారులు తీవ్ర కాలయాపన చేయడంతో అందుబాటులో ఉన్న నీటితోనే దాహం తీర్చుకుంటున్నారు. ప్రతియేటా జిల్లాలో తాగునీటి ఎద్దడి పరిస్థితులు నెలకొంటున్నాయి. జిల్లా సరిహద్దుల్లో ప్రవహిస్తున్న పెన్‌గంగా నది పరివాహక ప్రాంతంతో పాటు ఏజెన్సీ మారుమూల గ్రామాల్లో పరిస్థితులు మరీ దారుణంగా మారాయి. ముఖ్యంగా జిల్లాలో కొండ ప్రాంతా లు ఎక్కువ కావడంతో భగీరథ నీటి సరఫరాకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. అదేవిధంగా అన్ని గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నామని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు దానికి భిన్నంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం మండలాలు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అధికారులను అడిగే వారే కరువయ్యారంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

గుడిహత్నూర్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఐచర్ వాహనాన్ని డ్రైవర్ జాతీయ రహదారిపై నిలిపి చాయ్ తాగడానికి హోటల్‌కు వెళ్లాడు. వెనుక నుంచి వస్తున్న లారీ టైరు పంక్చర్ కావడంతో అదుపు తప్పి ఐచర్‌ని ఢీకొట్టింది. దీంతో లారీ, ఐచర్ అండర్ పాస్ బ్రిడ్జిపై నుంచి సర్వీసు రోడ్డుపై పడి పోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఐచర్, లారీ ముందు భాగాలు నుజ్జునుజ్జు అయ్యాయి. అయితే లారీ డ్రైవర్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతి చెందిన లారీ డ్రైవర్ మురుగేషన్(40) తమిళనాడు రాష్ట్రం నమకల్ జిల్లా మల్లూరు గ్రామానికి చెందిన వాడని పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి ఇచ్చోడ సీఐ భీమేష్, ఎస్సై మహేందర్ చేరుకొని క్రేన్ సహాయంతో వాహనాలను తీయించారు. అనంతరం ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న లారీ డ్రైవర్ మృతదేహాన్ని అతికష్టం మీద బయటకు తీశారు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు.

ఇద్దరు బాల నేరస్తుల అరెస్టు : డీఎస్పీ

ఆదిలాబాద్ రూరల్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ద్విచక్ర వాహనాలతో పాటు నేరడిగొండ, ఇచ్చోడ ఆలయాల్లో దొంగతనాలను పాల్పడిన ఇద్దరు మైనర్‌లను పోలీసులు పట్టుకొని వారి వద్ద నుంచి ఏడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం వన్ టౌన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ జీవన్‌రెడ్డి వివరాలను తెలిపారు. పట్టణంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఆయా దొంగతనాలకు పాల్పడుతున్న బాల నేరస్తులను పట్టుకున్నామన్నారు. నిర్మల్ కేంద్రంగా ఉంటూ ఆరు నెలలకు ఒకసారి ఆదిలాబాద్‌కు వస్తు దొంగతనాలు చేస్తారన్నారు. సోమవారం ఉదయం వన్, టూ టౌన్ సీఐలు సునీల్ కుమార్, కమలకర్‌రావ్, రూరల్ సీఐ ఫణిధర్, జైనథ్ సీఐ సాయినాథ్‌లు లాండసాంగ్వి ఎక్స్ రోడ్డు వద్ద సమాచారం మేరకు తనిఖీలు చేశారన్నారు. అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు మైనర్‌లను పట్టుకొని విచారించడంతో.. వారు పట్టణంలో ఏడు బైక్‌లు దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారన్నారు. వారి వద్ద నుంచి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకోగా మరో ఐదు ఏరోడ్రమ్ వద్ద ఉంచడంతో వాటిని సైతం స్వాధీనం చేసుకున్నామన్నారు. గతంలో కూడా వీరిపై కేసులు నమోదై ఉన్నాయన్నారు. వీరితో పాటు పెను చౌహాన్, మరో మైనార్ బాలుడు మొత్తం నలుగురు దొంగతనాలకు పాల్పడుతారని విచారణలో తెలిందన్నారు. చాకచక్యంగా వీరిని పట్టుకున్న పోలీసులను ఆయన అభినందించారు. కాగా వన్ టౌన్ పరిధిలోని ఐదు, టూ టౌన్ పరిధిలో ఒకటి, మావల పరిధిలో ఓ బైకును దొంగతనం చేశారన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మాట్లాడుతున్న వి. సత్యనారాయణ గౌడ్

నిర్మల్‌అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మహిళల హక్కులను గౌరవించడంతో పాటు వారు సాధికారత సాధించేలా చూడడం మన అందరి బాధ్యత అని వశిష్ట విద్యా సంస్థల అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని వశిష్ట డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు సమాజ శ్రేయస్సు కోసం కూడా పాటు పడుతున్నారని కొనియాడారు. అనంతరం కళాశాలలో పని చేస్తున్నమహిళా


ఉపాధి హామీ కూలీలతో కేక్‌కట్ చేయిస్తున్న దృశ్యం

అధ్యాపకులను శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అఖిలేష్ కుమార్ సింగ్, వైస్‌ప్రిన్సిపాల్ శశిధర్ పాల్గొన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నా సమాజంలో వివక్ష కొనసాగుతూనే ఉందని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కే. లక్ష్మీ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం సమావేశంలో మాట్లాడారు.

నర్సాపూర్(జీ) : మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీ అనుబంధ నసీరాబాద్ గ్రామంలో ఎల్లమ్మ టెంపుల్ ఫారెస్ట్ ఏరియాలో నిరవధిక కందకాల తవ్వకం పనులు జరుగుతున్నాయి. కూలీ పనులు చేస్తున్న మహిళలతో కేక్ కట్ చేయించి ఉపాధి హామీ సిబ్బంది కూలీలతో కలిసి మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఏపీవో జగన్, ఈసీ అనిల్, టీఏలు రవీందర్, సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ మొహమ్మద్, కూలీలు పాల్గొన్నారు.

సోన్ : జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రేవతిని, మధ్యాహ్న భోజన నిర్వాహకులు సువర్ణ, కవితలను విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి తోడిశెట్టి పరమే శ్వర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నాగేష్ కుమార్, ఉపాధ్యాయులు ఆసిఫ్ అలీ, శ్రీనివాస్ రావు, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా ఉద్యోగులను ఎంపీడీవో రాధా రాథోడ్ సన్మానించారు. అనంతరం ఎంపీడీవోను వారు సన్మానించారు.

కుంటాల : మండల కేంద్రం కుంటాలలోని సృజన విద్యానిలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ కొత్తకాపు గంగన్న అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు మహిళా ఉపాధ్యాయులు ఉన్నారు.

నిర్మల్ కల్చరల్ : నిర్మల్ పట్టణం చాణక్య మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం లెక్చరర్ రజితను విద్యార్థులు సన్మానించారు. ఏ.శ్రీనివాస్, నవీన్, చంద్రహాస్, రంజిత పాల్గొన్నారు. పట్టణంలోని వాసవీ ప్రైమరీ పాఠశాలలో ఆయమ్మలకు మహిళాదినోత్సవం సందర్భంగా ఒకటోతరగతి చదువుతున్న బి.శాన్వికకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసిని మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి శాన్వికను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుహాసిని, సెక్రటరీ జగదీష్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని గ్రంథాలయ కేంద్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళలను శనివారం సన్మానించినట్లు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సమరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ ప్రెసిడెంట్ హర్షద్, పట్టణ అధ్యక్షులు సాయి ప్రతాప్ నాయుడు, సజ్జద్ హుస్సేన్, మహ్మ ద్ నవీద్, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రచయితల సంఘం నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ పోశెట్టి, కవి తుమ్మల దేవరావు, అధ్యక్షుడు నేరెళ్ల హన్మంతు, కామారపు జగదీశ్వర్ పాల్గొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో శనివారం ప్రభుత్వం నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబురాల్లో పాల్గొనేందుకు నిర్మల్ జిల్లా నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులో తరలివెళ్లారు. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు, సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు బస్సుల్లో బయలుదేరారు.

లోకేశ్వరం : మండల కేంద్రంలోని బీడీ కంపెనీలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీడీ కంపెనీ యజమాని జమాల్ మాట్లాడారు. కార్యక్రమంలో లోకేశ్వరం మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ముథోల్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షు డు మహమ్మద్ షఫీ, లోకేశ్వరం ప్రధాన కార్యదర్శి సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు, ఎన్‌సీఐ నాయకుడు సృజన్, తదితరులు పాల్గొన్నారు.


సోన్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానిస్తున్న దృశ్యం


లక్ష్మణచాందాలో..

ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

నర్సాపూర్(జీ), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గొల్లమాడ గ్రామ శివారులోని నీరటి గంగాధర్(44) వేప చెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందాడు. అప్పుల బాధ భరించలేక ఉరివేసుకొని చనిపోయాడని, మృతుడి భార్య నీరటి సవిత నర్సాపూర్(జీ) పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోగా ఈ మేరకు హెడ్‌కానిస్టేబుల్ ఎండీ జలాలుద్దీన్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

అనాథ బాలుడికి ఆర్థిక సాయం

భైంసా రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇలేగాంకు ఓ కుటుంబం వలస వచ్చింది. గత నెల 25న ఆ కుటుంబంలోని రజిని అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. పేదవారు కావడంతో అంత్యక్రియలను గ్రామస్థులే జరిపించారు. అనాథ బాలుడికి కాస్త ఓదార్పు ఇవ్వడానికి గ్రామానికి చెందిన పుప్పాల దేవిదాస్ ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా ఆర్థిక సహాయం కోరారు. గ్రామస్థులతో పాటు పలువురు దాతలు ముందుకురాగా విరాళాల రూపంలో 28,300ల రూపాయలు వచ్చాయి. బాలాజీ ద్వారా 2,800ల రూపాయలు రావడంతో ఆ డబ్బులను బాలుడికి ఇచ్చారు. తల్లిని కోల్పోయిన శివకుమార్‌ను అతని పెద్దమ్మ శారద అంకాపూర్‌కు తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన నాయకులు ఉప్పుదత్తు, శంకర్, మాజీ సర్పంచ్ అమృత్ సమక్షంలో బాలుడిని అతని బంధువులకు అప్పజెప్పారు. మానవత్వంతో సహకరించిన గ్రామస్థులకు అనాథ బాలుడి బంధువులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధితులకు పరామర్శ


నల్లుర్తిలో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న దృశ్యం

నిర్మల్‌రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భాగ్యనగర్ గ్రామానికి చెందిన మాజీ నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది ప్రొద్దుటూరు చంద్రశేఖర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శనివారం భాగ్యనగర్ గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శ్రీహరి రావుతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఉన్నారు.

లక్ష్మణచాంద : ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన లక్కం ఎర్రన్న, బీర్కుల ఎల్లన్న కుటుంబాలను నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ బిట్లింగ్ నారాయణ, కాంగ్రెస్ నాయకులు సమ్మెట రవి తదితరులు పాల్గొన్నారు.

మామడ : మండలంలోని నల్లుర్తి గ్రామానికి చెందిన దొంతుల శంకర్ కూతురు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, అదే గ్రామానికి చెందిన రొడ్డ గణేష్ రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని, విద్యుత్ షాక్‌కు గురై సట్టల శ్రీనివాస్‌ను డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు పరామర్శించారు.

కుంటాల :కుంటాలకు చెందిన మాజీ పట్వారీ సాదుల లింబగిరి అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను శనివారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి పరామర్శించారు.

శ్రీలంకలో నాయకుల పర్యటన



పొలాలను పరిశీలిస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : శ్రీలంక జీవన విధానం భారతదేశాన్ని పోలిఉందని మండల కేంద్ర మైన లక్ష్మణచాంద మాజీ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి శనివారం అన్నారు. కొందరు స్నేహితులతో కలిసి శ్రీలంక పర్యటనలో ఉన్న ఆయన అక్కడి పలు పరిస్థితులను పరిశీలించినట్లు తెలిపారు. రావణాసుర కోటను, శాంకరి మాత ఆలయాన్ని దర్శిం చినట్లు తెలిపారు. అక్కడి వ్యవసాయ విధానం, మానవుల జీవన శైలి భారతదేశం విధానాలను పోలి ఉందని వారు వివరించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి


నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్ అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల తన మాతృమూర్తి కుర్ర లసుం బాయిని కోల్పోయిన కుర్ర నరేష్, ఆయన సోదరుడు కుర్ర సత్యనారాయణలను మాజీ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి నిర్మల్‌లో ఆదర్శ నగర్‌లోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అక్కడ దివంగత కుర్ర లసుంబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుర్ర నరేష్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. మనో ధైర్యం కోల్పోవద్దని కోరారు. మాజీ మంత్రి వెంట ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్, పాకాల ట్రస్ట్ చైర్మన్ పాకాల రామచందర్, జీఆర్‌బీ సంస్థ అధినేత గుమిడ్యాల దత్తాద్రి, రాజశేఖర్ ఉన్నారు.

న్యాయవాది కుటుంబానికి పరామర్శ

నిర్మల్‌కల్చరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌పట్టణం భాగ్యన గర్‌కు చెందిన న్యాయ వాది పొద్దుటూరి చంద్రశేఖర్ రెడ్డి తల్లి ఇటీ వల అనారోగ్యంతో మృతిచెందగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. నాయకులు మురళీధర్‌రెడ్డి, పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, పాకాల రామచందర్, అనుముల భాస్కర్, తదితరులున్నారు.

నేటి ప్రజ్ఞాదివస్‌ను జయప్రదం చేయండి

నిర్మల్‌కల్చరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మిలియన్ మార్చ్ స్ఫూర్తిగా ఆదివారం నిర్వహించే ప్రజ్ఞాదివస్‌ను జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొట్టే శేఖర్ ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం ప్రతిజ్ఞ చేయనున్నట్టు తెలిపారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సాయంత్రం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

కుంటాల, మార్చి, 8 : (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాల ప్రాచీన శ్రీకృష్ణ దేవాలయ 9వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, కార్యక్రమానికి గ్రామస్తులు కాకుండా పక్క గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నిర్మల్‌లో మహిళా దినోత్సవంలో ఆర్టీసీ ప్రయాణికులు, ఉద్యోగులు

నిర్మల్ కల్చరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆర్డీవో రత్న కళ్యాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బస్సులో ప్రయాణించే మహిళలను సన్మానించారు. ఉత్తమ మహిళా కండక్టర్లకు ప్రశంసా పత్రాలు ఇచ్చి శాలువాతో సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేక్ కట్‌చేసి సందడి చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. డీఎం ప్రతిమా రెడ్డి, సహా మేనేజర్ రాజశేఖర్, ఏఈ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా న్యాయాధికారులకు సన్మానం

నిర్మల్ కల్చరల్: నిర్మల్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో మహిళా న్యాయాధికారులను ఘనంగా సన్మానించింది. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాధిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవిష్యలను జ్ఞాపిక, శాలువాలతో సన్మానించారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి ఎస్. నరేందర్, ఉపాధ్యక్షుడు నూనె గంగాధర్, కే. రమణ, మధుకర్, ఎస్. రాజు పాల్గొన్నారు.



సీనియర్ సివిల్ న్యాయాధికారి రాధికను సన్మానిస్తున్న న్యాయవాద పరిషత్

బాసర: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బాసర మండలంలో ఉపాధిహామి కార్మికులు వేడుకలు జరుపుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే ప్రదేశంలో కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రాజు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వాజీద్ పాల్గొన్నారు.



బాసర మండలంలో ఉపాధి హామీ మహిళలు

గ్రామ పంచాయతీ కార్యాలయంలో..

బాసర గ్రామపంచాయతీ కార్యాలయంలో సైతం మహిళా దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలో విధులు నిర్వహించే అంగన్వాడీ, ఆశా వర్కర్, అదేవిధంగా వైద్యశాఖలో పని చేసే మహిళా సిబ్బందికి ఎంపీవో గంగాసింగ్ సన్మానించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళల గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గంగాసింగ్, బాసర మేజర్ గ్రామ పంచాయతీ ఈవో ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ముథోల్‌లో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంపీడీవో

ముథోల్‌లో..

ముథోల్: మండల కేంద్రమైన ముథోల్‌లోని శిశు మందిర్, రబీంద్ర ఉన్నత పాఠశాల, అక్షరతో పాటు ముథోల్ గ్రామ పంచాయతీ, పోలీస్ స్టేషన్, అలాగే మండలంలోని ఫ్యూచర్‌కాన్సెప్ట్ స్కూల్, భాష్యం, శ్రీవిద్యతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులకు, పోలీస్ స్టేషన్‌లో డబ్ల్యూపీసీలకు, ముథోల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా పారిశుధ్య కార్మికులకు, ఏపీవో శిరీష రెడ్డికి, ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివ కుమార్ మాట్లాడుతూ.. స్త్రీ సృష్టికి మూలమని, స్త్రీ లేకపోతే జననం లేదని అసలు సృష్టి లేదన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని, అది మన సాంప్ర దాయం అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిం చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మ ల్లేష్, ఎస్సై సంజీవ్, ఈవో అన్వర్, కరస్పాం డెంట్ రాజేందర్, ప్రిన్సిపాల్ సాయినాథ్, ప్రవీణ్ కుమార్, మాధవ్ రావు, సుభాష్, సారథి రాజు తదితరులు పాల్గొన్నారు.



ముథోల్ రబీంద్ర పాఠశాలలో ..



పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

అంతర్గాం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

● 77 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ● పట్టించుకోని విద్యాశాఖ అధికారులు ● చదువులో నష్టపోతున్న విద్యార్థులు

భీంపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): అది ఓ మారుమూల గ్రామం. అక్కడే ఓ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉంది. అందులో 77 మంది విద్యార్థులు ఉండగా పాఠశాల ఉంది. అందులో 77 మంది విద్యార్థులు ఉండగా ఉపాధ్యాయులు మాత్రం ఇద్దరే ఉండటంతో విద్యార్థులు చదువులో వెనుకబడి పోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు భీంపూర్ మండలం అంతర్గాం పాఠశాలలో ఐదో తరగతి వరకు బోధన కొనసాగుతోంది. అయితే 77 మంది విద్యార్థు లు ఉండగా ఇద్దరే టీచర్లు ఉండటంతో నాణ్యమైన విద్య అందడం లేదు. దీంతో విద్యార్థులు చదువులో వెనుకబడిపోతున్నారు. ఉపాధ్యాయుల కొరత ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పలుమార్లు విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

● ఎమ్మెల్యే చెప్పినా.. పట్టించుకోని వైనం

అంతర్గం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందన్న విషయాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారులతో మాట్లాడిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉండడంతో ఇద్దరు ఉపాధ్యాయులు వారికి పూర్తిస్థాయిలో బోధన అందించడం ఇబ్బందిగా ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ పాఠశాలకు మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తే విద్యార్థుల 5 తరగతులు బోధించడానికి వీలుగా ఉంటుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.



అంతర్గాంలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

● అధికారుల్లో చలనం లేదు

మా గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసిన వారి నుంచి ఎటువంటి చలనం లేదు. దీంతో మా గ్రామ విద్యార్థులు చదువులో వెనుకబడిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టిసారించాలని కోరుతున్నాం.

ఐక్కి కపిల్ యాదవ్, అంతర్గాం గ్రామస్థుడు





● ఉపాధ్యాయుల కొరత ఉంది

మా పాఠశాలలో 77 మంది విద్యార్థులు ఉన్నారు. మేము ఇద్దరమే ఉపాధ్యాయులం అయిదు తరగతిలో బోధిస్తున్నాం. ఇక్కడ గ్రామస్తులు వీవీ నియమిస్తే వివద్యార్థులకు బోధించడం సులువుగా ఉంటుందిన కోరుతున్నాం.

పూజ, ఉపాధ్యాయురాలు, అంతర్గాం



జరిగిన సంఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న ఎస్సై

ధన్నూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో విచారణ చేపట్టిన అధికారులు

బోథ్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధన్నూర్ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు విధులకు ఎగనామం పెట్టి పాఠశాలను పట్టించుకోవడం లేదంటూ శుక్రవారం పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడిని పాఠశాలలో లోనికి రాకుండా అడ్డుకున్నారు. అయితే ఈ విషయమై పత్రికలలో వార్తలు రావడంతో ఎంఈవో మహమ్మద్ హుస్సేన్‌తో పాటు ఎస్సై ప్రవీణ్ కుమార్ విచారణ ప్రారంభించారు. శనివారం ఉదయం పాఠశాలకు వెళ్లి జరిగిన సంఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అయితే విద్యార్థులు మాత్రం ప్రధానోపాధ్యాయుడిని అడ్డుకోవడం వెనుక ఎవరి హస్తం లేదని పేర్కొంటూనే తమకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూట పోలీసుల రక్షణ కావాలని కోరడం జరిగింది. దీంతో స్థానిక ఎస్సై తమ సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు ఉంటారని అదేవిధంగా సాయంత్రం సైతం నాలుగున్నర గంటల నుండి 5.30 గంటల వరకు పోలీసులు పాఠశాల వద్దనే ఉంటారని విద్యార్థులకు హామీ ఇచ్చారు. కాగా జరిగిన సంఘటనపై జిల్లా ఉన్నతాధికారులు నివేదిక పంపాలని ఆదేశాలు రావడంతో మండల విద్యాధికారి పాఠశాలను సందర్శించడం జరిగింది.

● షోకాస్ నోటీసు జారీ

పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుని తీరుపై జిల్లా విద్యాశాఖ అధికారి షోకాజ్ నోటీసు జారీ చేయనున్నట్లు విద్యాశాఖ అధికారుల ద్వారా తెలిసింది. జిల్లా కలెక్టర్ ఈ విషయమై ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం ప్రధానో పాధ్యాయునిపై సస్పెన్షన్ వేటు సైతం పడే ఆస్కారం ఉందని ఉపాధ్యాయ వర్గాల వారు అంటున్నారు.



అంకురార్పణ పూజలు నిర్వహిస్తున్న శ్రీమాన్ చక్రవర్తుల సుధన్వాచార్య స్వామి

వైభవోపేతంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

భైంసా, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ జ్యూవెల్లరీ మార్కెట్ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. భక్తుల కోలాహలం మధ్య వేద పండితులు మూల మూర్తులకు అభిషేకములు, నిత్యార్చన, హారతి వంటి అంకురార్పణ కార్యక్రమాలను నిర్వహించి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి శిష్యులైన శ్రీమాన్ చక్రవర్తుల సుధన్వాచార్య(యాజ్ఞచారి) స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. అంకురార్పణ పూజ కార్యక్రమాలకు పట్టణ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హజరయ్యారు. శనివారం ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం వరకు కొనసాగనున్నాయి.

ప్రారంభమైన శబరిమాత వార్షికోత్సవ వేడుకలు

బోథ్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌట(బి) గ్రామంలో శబరిమాత 13వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉదయం ఆశ్రమంలో సాంప్రదాయ ప్రకారం పచ్చని పందిరి వేసి ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శబరిమాత శిష్యుడు అయిన శివానంద భారతి ధ్వజారోహణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కాషాయ జెండాకు ఉన్న విలువ గురించి వివరించారు. అనంతరం ఆలయంలో వేద పండితులు పండరి శర్మ ఆధ్వర్యంలో కలశ పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు రామ నామాన్ని ఆలకిస్తూ శబరిమాతను కీర్తిస్తూ పాటలు పాడారు.



శబరిమాత ఆలయంలో కలశ పూజలు పాల్గొన్న భక్తులు

రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకొని

ప్రశాంత జీవనం సాగించాలి

ఆదిలాబాద్ రూరల్, మార్చి 08 (ఆంధ్రజ్యోతి) : రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకొని కక్షిదారులు ప్రశాంత జీవనం సాగించాలని న్యాయమూర్తి శివరాం ప్రసాద్ అన్నారు.శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో డీఎల్ఎస్ఏ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీ కుదుర్చుకున్న పలు కేసులను పరిష్కరించి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ఏండ్లుగా కోర్టుల చుట్టు తిరుగుతూ కక్షిదారులు సమయాన్ని వృథా చేసుకోవద్దనే ఉద్దేశ్యంతో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులను ఇరు వర్గాల సమ్మతంతో పరిష్కరిస్తామన్నారు. ఎలాంటి ఒత్తిడి, భయం కానీ పెట్టబోమని స్పష్టం చేశారు. లోక్ అదాలత్‌లో పరిష్కరం అయిన కేసులకు అపిల్‌కు కూడా అవకాశం ఉందన్నారు. ఇదిలా ఉంటే అటూ డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులను శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమని ప్రతి ఒక్కరు వారికి దక్కల్సిన గౌరవం ఇవ్వాలని న్యాయమూర్తి శివరాం ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, న్యాయమూర్తులు ప్రమీల జైన్, తులసీ దుర్గారాణి, హుస్సేన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రాల నగేష్, కోర్టు మహిళ సిబ్బంది పాల్గొన్నారు.



కక్షిదారుడికి రాజీపత్రం అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి

బోథ్‌లో 370 కేసుల పరిష్కారం

బోథ్: జాతీయ లోక్ అదాలత్ కార్యక్ర మంలో 370 కేసులను పరిష్కరించడం జరిగిందని జూనియర్ సివిల్ జడ్జి మౌనిక పేర్కొన్నారు. శనివారం బోథ్ కోర్టులో జరిగిన అదాలత్‌లో దీర్ఘకాలంగా ఉన్న కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్‌ల ద్వారా సమయం ఆదా చేసుకునే వీలుందని పేర్కొన్నారు. కోర్టుల చుట్టూ తిరగకుండా కక్షిదారులు కేసులను పరిష్కరించుకోవాలన్నారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డ్‌లు

● ఎరువుల తయారీకి వచ్చే ఆదాయానికి గండి
● సేకరించిన చెత్తను కాల్చి వేస్తున్న వైనం

సారంగాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో స్వచ్ఛత దిశగా పనిచేస్తున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. వ్యర్థాలతో ఎరువులను తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌లు నిరుపయోగంగా మారాయి. పల్లెల్లో ఇంటి నుంచి సేకరించిన చెత్తను కాల్చి వేస్తూ పర్యావరణానికి ముప్పు వాటిల్లే విధంగా చేస్తున్నారే తప్ప డంపింగ్ యార్డ్‌లో నిర్మించిన షెడ్డులో ఎరువులు తయారు చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. గత ప్రభుత్వం పల్లె ప్రగతిలో భాగంగా గ్రామ పంచాయతీలకు డంపింగ్ యార్డ్‌లను నిర్మించి గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించి, తడి, పొడి చెత్తను వేరువేరుగా చేయాలని గ్రామస్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. వేరువేరు చేసిన చెత్తను డంపింగ్ యార్డ్‌లో 45 రోజుల్లో వర్మీకంపోస్టును తయారు చేసి గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలో పెంచుతున్న మొక్కలకు వేసి మిగిలిన వర్మీకంపోస్టును విక్రయించి వచ్చినటువంటి ఆదాయాన్ని గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు ఉపయోగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలంలో 32 గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డ్‌లతో పాటు సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. దీంతో కొన్ని గ్రామ పంచాయతీల లోనే వర్మీకంపోస్టును తయారు చేయడం మొదలు పెట్టి ప్రస్తు తం మరిచిపోయారు. ప్రస్తుతం గ్రామాల్లో ఇంటింటా తిరిగి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌లలోనే కాల్చి వేస్తుండడంతో ప్రభుత్వ ఆదేశాలు తుంగలో పెట్టినట్లు అవుతుందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్టును తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



వృథాగా పడి ఉన్న డంపింగ్ యార్డ్

రేషన్ కోసం పరేషాన్

● 7వ తేదీ దాటి సరఫరా కాని బియ్యం
● చౌకధరల దుకాణాల చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు

కుభీర్, మార్చి 8 (ఆంధ్ర జ్యోతి) : మండలంలోని చౌకధరల దుకాణాల్లో మార్చి నెలకు సంబంధించిన బియ్యం కోటా సరఫరా కాకపోవడంతో లబ్ధిదారులకు ఎదురు చూపు తప్పడం లేదు. ప్రతి నెల రెండవ తారీఖున బియ్యాన్ని ఇస్తారని ఆశతో లబ్ధిదారులు ఉదయం, సాయంత్రం రేషన్ దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. జనవరిలో 2 నుంచి 20వ తేది వరకు పంపిణీ చేశారు. ఫిబ్రవరిలో 25వ తేది వరకు పంపిణీ చేశారు. మార్చి 8వ తేదీ దాటినా బియ్యం పంపిణీ చేయలేదని లబ్ధిదారులు వాపోతున్నారు.



బియ్యం సరఫరా లేక మూసి ఉన్న చౌకధరల దుకాణం

● మండలంలో ఇదీ పరిస్థితి..

మండలంలో 42 గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాల్లో 550 రేషన్‌కార్డులకు ఒక దుకాణం చొప్పున మొత్తం 27 రేషన్ దుకాణాలు ఉన్నాయి. 792 అంత్యోదయ, 13392 తెలుపు కలిపి 14184 రేషన్ కార్డులకు గాను ప్రతి నెల 2890.44 క్వింటాళ్ల బియ్యం చేస్తున్నారు. అయితే 7వ తేదీ గడిచిన కుభీర్ మండలానికి ఇప్పటి వరకు బియ్యం సరఫరా కాలేదు. ఈ విషయామై కుభీర్ తహసీల్దార్ రాంచందర్‌కు వివరణ కోరగా ఈ నెల సరఫరాలో జాప్యం జరుగుతోందని జిల్లాలోని పలు మండలాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. సరఫర ఎప్పటి వరకు వస్తుందని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.

ఘనంగా అంజన్నస్వామి పడిపూజ

బాసర, మార్చి 8 (ఆంధ్ర జ్యోతి): బాసర మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సత్రంలో శనివారం అంజన్న స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వామి శ్రీనివాస్, మురళి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేక, అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి గీతాలతో రెండు గంటల పాటు కార్యక్రమం వైభవోపేతంగా సాగింది.




బాసరలో అంజన్న పడిపూజ నిర్వహిస్తున్న స్వాములు

ఉపాధ్యాయుడి అరెస్ట్

నర్సాపూర్(జి), మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : గత నెలలో పాఠశాల విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన గణిత ఉపాధ్యాయుడు మనోహర్ రెడ్డి, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మోహన్‌రావులపై నర్సాపూర్(జి) పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసు నమోదైంది. అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉన్నారు. వీరిలో గణిత ఉపాధ్యాయుడు మనోహర్ రెడ్డిని శనివారం పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా తెలిపారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మోహన్ రావు పరారీలో ఉన్నాడని, త్వరలోనే ఆయన్ని కూడా పట్టుకుంటామన్నారు.



ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన అప్పటి మంత్రి కేటీఆర్ (ఫైల్)



● ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే స్థలం ఇదే..

జిల్లాలో పొలిటికల్ హీట్

ఏలేటి వర్సెస్ అల్లోల!

- బీజేఎల్పీ నేత ఏలేటిపై మాజీ మంత్రి అల్లోల ఘాటు వ్యాఖ్యలు
- జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులపై విమర్శనాస్త్రాలు
- కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- మూడు రోజుల పాటు జిల్లాలోనే మకాం వేసి పలు కార్యక్రమాలకు హాజరు
- ఈ సమయంలోనే కాంగ్రెస్ లక్ష్యంగా ఎదురుదాడికి వ్యూహం

నిర్మల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చాలా రోజుల తర్వాత మళ్లీ పొలిటికల్ హీట్ మొదలైంది. ఇటీవల గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలోనే కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని విమర్శనాస్త్రాలు సంధించడం జిల్లాలో చర్చనీయాంశంగా మారుతోంది. మహేశ్వర్‌రెడ్డి నియోజకవర్గానికి మంజూరైన అభివృద్ధి పనులను ఉద్దేశ పూర్వకంగానే అడ్డుకుంటున్నాడని, కమీషన్ల కోసమే ఈ అడ్డగింత వ్యవహారాన్ని కొనసాగిస్తున్నాడంటూ మాజీ మంత్రి విమర్శనాస్త్రాలు సంధించడంతో ఈ వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. అయితే అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేసిన విమర్శలను తిప్పి కొట్టేందుకు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగానే ఓ వైపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అలాగే మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని ఆయన ఎదురుదాడి చేసేందుకు వ్యూహరచన చేస్తున్నారంటున్నారు. దీనికి అనుగుణంగానే మహేశ్వర్ రెడ్డి ఆది, సోమ, మంగళవారాల్లో నిర్మల్‌లోనే మకాం వేసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. దీంతో పాటు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలను బలంగా తిప్పి కొట్టడమే కాకుండా ఇక కౌంటర్ రాజకీయాలను మొదలు పెట్టేందుకు మహేశ్వర్ రెడ్డి పావులు కదపనున్నారని అంటున్నారు. ఇంద్రకరణ్ రెడ్డి చేసిన విమర్శలను మహేశ్వర్‌రెడ్డి వర్గీయులతో పాటు బీజేపీ శ్రేణులు సైతం వ్యతిరేకిస్తున్నారు. బీజేఎల్పీ నేత స్థాయిలో ఇటు నియోజకవర్గంతో పాటు రాష్ట్రస్థాయిలోని సమస్యలపై కూడా మహేశ్వర్ రెడ్డి ఫోకస్ పెట్టాల్సి వస్తున్నందునే హైదరాబాద్‌లో ఉంటున్నారని అయినప్పటికీ.. ఆయన వారంలో రెండు మూడు రోజుల పాటు ఇక్కడే గడిపి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. అయితే మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాత్రం మహేశ్వర్ రెడ్డిపై ఘాటైన విమర్శలు చేసి రాజకీయ తేనేతుట్టేను కదపారంటున్నారు. గతంలో మహేశ్వర్‌రెడ్డిని సండే ఎమ్మెల్యేగా పిలిచే వారని.. ఆయన బీజేఎల్పీ నేతగా ఎన్నికైన నాటి నుంచి నిర్మల్‌కు దూరమయ్యారని ఇందులో భాగంగానే ఆయనను ప్రస్తుతం మంత్లీ ఎమ్మెల్యేగా ప్రజలు పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి స్థాయిలో ఆయన పార్టీ కార్యకలాపాలకు కొంత మేరకు దూరంగానే ఉంటున్నప్పటికీ.. ఆ పార్టీ ముఖ్య నేతలు నిర్వహించే కార్యక్రమాలకు మాత్రమే హాజరవుతున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన పలు సీనియర్ నేతలు హాజరైనప్పుడు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కూడా వారితో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావు చేపట్టే కార్యక్రమాలకు ఇంద్రకరణ్ రెడ్డి దూరంగా ఉంటుండడం ఆ పార్టీ వర్గాల్లో చర్చకు తావిస్తోందంటున్నారు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలోనే ఇంద్రకరణ్ రెడ్డి మాజీ మంత్రి హోదాలో ఏకంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని టార్గెట్‌గా చేసుకుంటూ విమర్శనాస్త్రాలు సంధించి మరోసారి తనదైన రాజకీయ చాణక్యాన్ని చాటుకున్నారని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ కొనసాగుతోంది.

● మాజీ మంత్రి హోదాలో అల్లోల

ఇంద్రకరణ్ రెడ్డి మాజీ మంత్రి హోదాలోనే ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చకు తావిస్తోంది. పార్టీ పరంగా మీడియా సమావేశాన్ని నిర్వహించకుండా ఆయన మాజీ మంత్రి హోదాలోనే సమావేశాన్ని నిర్వహించి ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు కూడా సమాచారం ఇవ్వకుండా నిర్వహించిన ఈ సమావేశానికి సీనియర్ కాంగ్రెస్ నేతలు హాజరుకాకుండా మాజీ మంత్రితో మొదటి నుంచి వెన్నంటి ఉన్న నాయకులే హాజరవ్వడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయాల్లో ఆరితేరిన ఇంద్రకరణ్ రెడ్డి ప్రస్తుతం ఇక్కడి రాజకీయ పరిస్థితులను అనుకూలంగా మలుచుకునేందుకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్నారంటున్నారు.

నిలిచిన అభివృద్ధి పనులే టార్గెట్..

మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వ్యూహాత్మకంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వైపు పావులు కదుపుతున్నారు. నిర్మల్ నియోజకవర్గంలో ఆగిపోయిన అభివృద్ధి పనులనే టార్గెట్‌గా చేసుకొని మహేశ్వర్ రెడ్డిపై మాజీ మంత్రి విమర్శనాస్త్రాలు సంధించడం ఇక్కడి రాజకీయ వర్గాల్లో చర్చకు తావిస్తోంది. ముఖ్యంగా ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనుల నిలిపివేతతో పాటు, రూ.25 కోట్లతో చేపడుతున్న ఐదు చెక్‌డ్యాం నిర్మాణ పనులను నిలిపివేయడం, రూ.60 కోట్లతో చేపట్టాల్సిన అమృత్-2 పనులను అడ్డుకోవడం వంటి అంశాలను ఇంద్రకరణ్ రెడ్డి లక్ష్యంగా చేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. అలాగే ఆయన ఏకంగా సోమవారం ఆర్డీవో కార్యాలయం ముందు పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం విషయంలో మహేశ్వర్ రెడ్డి వైఖరికి నిరసనగా రైతులతో కలిసి ధర్నా చేపట్టనున్నట్లు ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. రైతుల ధర్నాతో ఇంద్రకరణ్ రెడ్డి జనం దృష్టిని తనవైపు తిప్పుకోవాలని యోచిస్తున్నట్లు కూడా చెబుతున్నారు.

● ఎదురుదాడికి మహేశ్వర్ రెడ్డి సన్నద్ధం

మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అనూహ్యంగా తనపై విమర్శల దాడి చేయడాన్ని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సీరియస్‌గా తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగానే ఆయన ఆదివారం ప్రత్యేకంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేసిన విమర్శలను మహేశ్వర్ రెడ్డి తిప్పికొట్టవచ్చంటున్నారు. అలాగే మూడు రోజుల పాటు మహేశ్వర్ రెడ్డి నిర్మల్‌లోనే ఉంటూ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ సమయంలోనే పార్టీ కార్యకర్తలతో కూడా ఆయన చర్చించనున్నారు. ముఖ్యంగా కొద్ది రోజుల నుంచి ఆయన కొంతమంది పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ఎడమోహం, పెడమొహంగా ఉంటున్నట్లు కూడా ఇక్కడ ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఆయన సమీక్ష సమన్వయ సమావేశాలు నిర్వహించి అంతా ఏకతాటిపై ఉన్నామన్న సంకేతాలను పంపనున్నట్లు తెలుస్తోంది.

ఐదుగంటల్లో దొంగల పట్టివేత

- చోరీ సొత్తు స్వాధీనం
- నిర్మల్ సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి రాజేష్ మీనా వెల్లడి

సోన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో సౌమ్య ఫర్టిలైజర్ షాప్‌లో ఈ నెల 6వ తేదీన అర్ధరాత్రి చోరీ జరిగింది. సుమారు 96 వేలను దొంగలించినట్లు పోలీసులు వెల్లడించారు. సీసీ కెమెరాల ఆధారంగా దొంగలను ఐదు గంటలో పట్టుకున్నట్లు నిర్మల్ సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి రాజేష్ మీనా తెలిపారు. నిందితుల నుంచి 96 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు సాకెట్ యాదవ్ బీహార్ రాష్ట్రానికి చెందిన వాడని, గత 12 సంవత్సరాల నుంచి సౌమ్య ఫర్టిలైజర్ షాపులోనే పనిచేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో సోన్ సీఐ నవీన్ కుమార్, సోన్ ఎస్సై గోపి, మామడ ఎస్సై శ్రీకాంత్, భీమన్న, ముజామిద్, సిబ్బంది పాల్గొన్నారు. నిందితులను పట్టుకున్న పోలీసులను ఎస్పీ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న నిర్మల్ సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి

నర్సరీలకు షెడ్‌నెట్‌ల ఏర్పాటు

కుబీర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : హరితహారంలో భాగంగా మండలంలోని 38 గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలకు షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేశారు. 'షెడ్‌నెట్‌లు లేని నర్సరీలు' పేరిట 'ఆంధ్రజ్యోతి' లో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత నుంచి మొక్కలను రక్షించేందుకు పచ్చని పరదాలను పందిళ్లు వేశారు. మండల కేంద్రంలోని నర్సరీల్లో కలుపు తీయించి ఏ ఒక్క మొక్కకు ఎండ తగలకుండా పూర్తిస్థాయిలో షెడ్‌నెట్ ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.



కుభీర్ నర్సరీలో ఏర్పాటు చేసిన షెడ్‌నెట్

పాలన పక్కనపెట్టి వసూళ్లు చేయడం సరికాదు

- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్

ఖానాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ పట్టణంలో మున్సిపల్ అధికారులు పాలన పక్కనపెట్టి వసూళ్లు చేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు ఆకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటి పన్నుల పేరిట ఇళ్లకు, దుకాణాలకు తాళాలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పట్టణంలో మురికి కాలువల నిర్మాణం, రోడ్డుపనుల నిర్మాణం, వీధిదీపాల మరమ్మతులు లాంటి పనులను పట్టించుకోని మున్సిపల్ అధికారులు పన్నుల పేరిట మాత్రం ప్రజలను వేధించడం సరికాదన్నారు. వీధికుక్కలు, కోతుల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైఖరి మార్చుకోవాలని, సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలని, లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, పట్టణ పదాధికారులు మదిరే శ్రీనివాస్, పొలసాని అనిల్ రావు, కొండే వణి రమేష్, పొద్దుటూరి గోపాల్ రెడ్డి, ఆసం సాయికృష్ణ, సదుపట్ల శ్రావణ్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

బీటీరోడ్డు కోసం ఆమరణ నిరాహార దీక్ష

భైంసా, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): బీటీ రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేస్తూ భైంసా మండలం ఖత్‌గాం గ్రామ మాజీసర్పంచ్ దెగ్లూర్‌రాజు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. శనివారం ఉదయం భైంసా పట్టణం నుంచి కత్‌గాం గ్రామానికి వెళ్లే ప్రవేశమార్గం వద్ద దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా మాజీసర్పంచ్ దెగ్లూర్ రాజు మాట్లాడుతూ గ్రామానికి సరైన రోడ్డు లేకపోవడంతో గ్రామస్థులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. బీటీ రోడ్డును నిర్మించాలని మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలకు వినతులు అందచేసినా ఫలితం లేదన్నారు. బీటీ రోడ్డు విషయంలో స్పష్టమైన హామీ లభించేంత వరకూ తాను అమరణ నిరాహార దీక్ష విరమించబోనని వెల్లడించారు. దీక్షకు జనసేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి సుంకెట మహేష్‌బాబు, సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ సాప పండరిలు మద్దతు పలికారు.



దీక్షకు మద్దతుగా నిలిచిన వివిధ సంఘాల ప్రతినిధులు

వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు



చేపల పెంపకంపై విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు

నిర్మల్ రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండాపూర్‌లో గల సమీకృత వ్యవసాయక్షేత్రాన్ని నిజామాబాద్ జిల్లాలోని బాలానగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో తక్కువ భూమిలో ఎక్కువ రకాల పంటలు పండిస్తున్నారన్నారు. చేపలు పెంపకం, కోళ్లపెంపకం, కూరగాయలు, నువ్వు పంట, ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, ప్యాషన్ ఫ్రూట్‌బీట్రూట్, ఆకుకూరలు మొదలైన పంటలు పండిస్తున్నామన్నారు. మహిళలతో నిర్వహించుకుంటూ చిన్న సన్నకారు రైతులు చేసుకునే విధంగా మోడల్‌ఫామ్‌గా తయారు చేసినందుకు మహిళలను, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రేవతి, సుజాత, శ్రీనివాస్, విఠల్ రావు, ప్రసాద్, ఏపీఎం అడ్డిగ బోసు, సీసీ సంతోష్, పిల్లలు పాల్గొన్నారు.

నేటి నుంచి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఉత్సవాలు

కుభీర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షిక మహోత్సవ వేడుకలు ఆదివారం నుంచి ప్రారంభమై మూడురోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం, ఆలయ కమిటీ నాయకులు ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఆదివారం పుణ్యవచనం, గణపతిపూజ, అభిషేం, అఖండ దీపారాధన పోచమ్మకు బోనాల సమర్పన సోమవారం ఎల్లమ్మకు బోనాల సమర్పణ, మంగళవారం దేవతామూర్తుల కల్యాణం వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గౌడ సంఘ నాయకులు తెలిపారు.

విద్యాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి

నిర్మల్ అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) నిర్మల్ జిల్లా శాఖ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎస్టీయూ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు ఆటపాటలతో అలరించారు. ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ... తల్లిగా, చెల్లిగా, భార్యగా, చైతన్యవంతురాలైన ఉపాధ్యాయులుగా మహిళా ఉపాధ్యాయులు ఎన్నో పాత్రలు పోషిస్తూ, సమాజ అభివృద్ధిలో, విద్యా అభివృద్ధిలో వారి కృషి ఎనలేనిదని పునరుద్ఘాటించారు. మహిళలు సహనంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంలో ముందుంటారని వారి సేవలను కొనియాడారు. పదోతరగతి పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సభ అధ్యక్షుడు ఎస్. భూమన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి జే. లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్, జిల్లా హెడ్ క్వార్టర్ సెక్రటరీ బి. వెంకటేశ్వర రావు, నిర్మల్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గ్రామీణ ప్రధాన కార్యదర్శి తాళ్ల రవి, మహిళా బాధ్యులు శ్రీదేవి, మీనాకుమారి, కే.సుజాత, హేమలత, సౌజన్య, ప్రధానోపాధ్యాయురాలు నీరజారాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ వీణ, నవిత, తదితర మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు

ముథోల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించడం, పరీక్షవిధానం, మెళకువలపై అవగాహన కల్పించారు. అమ్మ, నాన్న కన్న కలలను నెరవేర్చేలా, గురువుల పేరు నిలబెట్టే విధంగా ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో మనోరమ చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్ డాక్టర్ నాగేష్, ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు వందన, నాగేష్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

బీజేపీ ఎమ్మెల్సీలను కలిసిన జిల్లా మాజీ అధ్యక్షుడు



సన్మానిస్తున్న జిల్లా మాజీ అధ్యక్షుడు

నిర్మల్‌రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు జిల్లా మాజీ అధ్యక్షుడు అంజుకుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు ఇద్దరు మాట్లాడుతూ... జిల్లా నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన ఉపాధ్యాయులు, పట్టభద్రులు, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ అన్ని వేళలా అందరికీ అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్య వర్గసభ్యులు రవి పాండే, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.